## అభివృద్ధే మా కులం.. సంక్షేమమే మా మతం

◆ ఎమ్మెల్యే తనయుడు సాయిసాకేత్‌రెడ్డి ◆ మాచర్లలో ఇంటింటికీ కృష్ణన్న కార్యక్రమం



మాచర్లలో ప్రజలకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న సాయిసాకేత్‌రెడ్డి

గట్టు, అక్టోబర్ 27: నియోజకర్గంలోని అన్ని మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులతో అన్ని గ్రామాల అభివృద్ధి చెందాలన్నదే మా కులమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాచర్లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ కృష్ణన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన గ్రామంలోని చెన్నకేశవశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పనులను వివరించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే పథకాలు కర్ణాటక ప్రాంతంతో అమలు కావడంలేదని వీటిని ప్రజలు గ్రహించాలన్నారు. లేకుంటే ఎంతో నష్ట పోతామన్నారు. రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ ఉండదని అలాగే సంక్షేమ పథకాలు కూడా పూర్తిగా ఉండవన్నారు. ఇతర పార్టీలవారు చెప్పే మాటలు నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బాసు హనుమంతు, సర్పంచ్ సిద్ధిరామప్ప, ఎంపీటీసీ షమీ మ్, ఉప సర్పంచ్ ఉరుకుందు, సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌నుసద్వి నియోగంచే సుకోవాలి

గద్వాలటౌన్, అక్టోబర్ 27: ప్రమాదంలో ఉన్న వారిని రక్షించేందుకు ప్రవేశపెట్టిన అంబులెన్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆసుప్రతి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ అన్నారు. జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం ఆయన నూతన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు అంబులెన్సు అందుబాటులోకి రావడం రోగులకు ఎంతో మేలన్నారు. అత్యవసర సమయంలో తప్పక అంబులెన్స్‌ను ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో నృశాలి, డాక్టర్ వంశి, ఫార్మాసిస్ట్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ కిశోర్

# ప్రతిపక్షాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి

◆ ప్రతిఇంటికీ, ప్రతిబిడ్డకూ సంక్షేమం.. ప్రతిఓటు బీఆర్‌ఎస్‌కే.. ◆ కారే మనగుర్తు, మనపాలన మనహక్కు, కేసీఆరే మన దిక్కు

◆ ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ◆ కేటీదొడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ జెండాలతో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

కేటీదొడ్డి, అక్టోబర్ 27: అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అడ్డుపడుతున్న ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలని గద్వాల సిట్టింగ్ ఎమ్మెల్యే బడ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బండ్లకు మద్దతు కోరుతూ.. కేటీదొడ్డి మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని యర్సన్‌దొడ్డి, సుల్తాన్‌పురంలో ప్రజలను కలుసుకుంటూ చేతిలో చేయివేసి అందరికీ అండగా నిలిచిన కృష్ణన్నకు, అందరినీ సంక్షేమంలో నడిపించిన కారు గుర్తకు ఓటువేసి భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని తెలియజేశారు. గ్రామంలో సర్పంచులు ఎమ్మెల్యే సతీమణికి శాలువా, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకగా.. ఆమె ప్రజలందరి అభిమానం మాపై ఉన్నందుకు ఎల్లవేళలా మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి నాయకత్వంలో గద్వాల నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. కాని ప్రతిపక్షాల నాయకులకు ప్రతిపక్ష హోదా కూడా లేదు. అయినా ప్రత్యర్థులు కాబట్టి ప్రతిపక్షం అనాల్సి వస్తుంది. వారి మాటలు ఏమైనా నమ్మొద్దన్నారు. మన నీళ్లు మన పంటలలో పారేలా చేశాడు మన కృష్ణన్న, ప్రతి గుంటకు సాగునీరందించి, మన పంటలను ప్రభుత్వం కొనేలా ఏర్పాట్లు, మన పైసలు మన చేతికందించిన కృష్ణన్నను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. మన ప్రాంత బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతం.. అందుకే మన పిల్లల చదువులకు తానే ఉచితంగా సొంతఖర్చుతో ఏడాదంతా విద్యార్థుల బస్‌పాస్ ఫీజ్‌లు చెల్లించి విద్యకు సహకరించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలంటూ వస్తే మీ గ్యారెంటీలు మాకొద్దమ్మా మా నాయకుడు గ్యారెంటీగా 24గంటల కరెంట్ ఇస్తున్నాడు, రైతుబంధు ఇస్తున్నాడు, రైతుబీమా ఇస్తున్నాడు, రెండు పంటలకు నీళ్లు ఇస్తున్నాడు, ఇంటింటికి తాగునీరు ఇస్తున్నాడు, కడుపు నిండా అన్నం పెడుతున్నాడు, మా పంటలను మా గ్రామంలోనే కొని మా పైసలు మా పెట్టెలో పెట్టుకునే సౌకర్యం కల్పించిన కారు సార్ గ్యారెంటీల ముందు మీ ఆరు గ్యారెంటీలు ఎంత, ఏమీ సరిపోతవని ఖరాఖండిగా చెప్పాలని తెలిపారు. నవంబర్ 30న మనమందరం ఏకగ్రీవంగా కారు గుర్తుకు ఓటు వేసి మన ప్రభుత్వాన్ని, కృష్ణన్నను గెలిపించుకుంటే ఇంకా మన ఇళ్లంతా సంక్షేమ పండుగేనన్నారు. ఇంట్లో ఇద్దరు దొంగలు అన్నట్లు కాంగ్రెస్, బీజేపీ నాయకులతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణానాయుడు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఉరుకుందు, రైతుబంధు సమితి అధ్యక్షుడు హన్మంతు, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచులు తిక్కన్న, గోపాల్, నాయకులు రామేశ్వరమ్మ, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, చక్రధర్‌రావు, రాజేశ్, యుగంధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 9మంది బైండోవర్

మల్దకల్, అక్టోబర్ 27: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన 9మందిని శుక్రవారం తాసీల్దార్ హరికృష్ణ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై కల్యాణ్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గతంలో పలువురు అక్రమంగా లిక్కర్ వ్యాపారం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో వారి పేర్లు నమోదై ఉన్నాయి. కాగా ప్రస్తుతం ఎన్నికల దృష్ట్యా వీరందరిని పిలిచి తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అలజడులకు పాల్పడకుండా ఉండేందుకుగానూ ముందుగా బైండోవర్ చేశామన్నారు. గొడవల్లో మళ్లీ పేర్లు నమోదైతే రూ.లక్ష వరకు జరిమానా విధిస్తామని తాసీల్దార్ వారికి వివరించారు.

## వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలి

మల్దకల్, అక్టోబర్ 27: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం నిర్వహించనున్నట్లు వాల్మీకి సంఘం మండలాధ్యక్షుడు పరశురాముడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వాల్మీకి ఆలయాలు ఉన్నాయని, కావున గ్రామాల్లో వాల్మీకుల ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఉదయం వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కావున వాల్మీకులతోపాటు భక్తులు, ప్రజలు పాల్గొని జయంతిని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ప్రజలను నట్టేట ముంచేస్తరు

◆ సంక్షేమ పథకాలు అందకుండా కుట్ర

◆ ఈసీకి ఫిర్యాదుపై

బీఆర్‌ఎస్ నాయకుల మండిపాటు

గద్వాల అర్బన్, అక్టోబర్ 27: తెలంగాణ ప్రజలు, రైతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు సుభాన్, ప్రతాప్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేండ్ల కిందట అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు, రైతులకు 24గంటల కరెంట్‌తో పాటు రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలు, రైతులకు అందుతున్న సంక్షేమ పథకాలను నిలిపి వేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలు ఇవ్వకూడదని కాంగ్రెస్ నాయకులు ఈసీకి ఫిర్యాదు చేయడంపై ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు పూర్థిస్థాయిలో అందకుండా నట్టేట ముంచేందుకు కుట్రలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. పక్కనున్న కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులకు ఏమేర అభివృద్ధి చేశారో వివారించాలని ఘాటుగా ప్రశ్నించారు. ఒంగి వంకాయలు తెంపు అంటే లేదు.. నేను ఎగిరి తాటికాయలే తెంపుతా అన్నట్లు ఇతర ప్రాంతాల్లో అధికారంలో ఉన్న ఏం చేయని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఏం అభివృద్ధి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేకనే రెండు పర్యాయాలు తెలంగాణలో బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టారన్నారు. ఈ దఫా కూడా తెలంగాణలో అత్యధిక మెజార్టీ సీట్లు సాధించి ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ అధికారం చేపడుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గోవిందు, కుర్మన్న కార్యకర్తలు ఉన్నారు.

## నేడు ఆలయం మూసివేత

మల్దకల్, అక్టోబర్ 27: ఆదిశిలాక్షేత్రంలో స్వయంభువుగా వెలిసిన లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం రాత్రి వచ్చే చంద్రగ్రహణం సందర్భంగా సాయంత్రం 5గంటలకు మూసి వేయనున్నట్లు ఈవో సత్యచంద్రారెడ్డి తెలిపారు. చంద్రగ్రహణం శనివారం రాత్రి 1:4 నిమిషాల నుంచి 2:23 నిమిషాల వరకు ఉంటుందని అర్చకులు పేర్కొన్నారు. అర్చకుల సూచన మేరకు శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఆదివారం తెల్లవారుజాము 5గంటల వరకు ఆలయాన్ని మూసి వేస్తామన్నారు. మళ్లీ ఆదివారం ఉదయం స్వామి వారి ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 8గంటల నుంచి భక్తులకు దర్శనం ఉంటుందన్నారు. కావున భక్తులు సహకరించాలని కోరారు.

## నేడు స్వామివారి కల్యాణోత్సవం

మల్దకల్, అక్టోబర్ 27: ఆదిశిలాక్షేత్రంలో వెలిసిన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఈవో సత్యచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం జరిపించే దాతలు ముందుగానే ఆలయంలోని ఈవో కార్యాలయంలో డబ్బులు చెల్లించి రశీదులు పొందాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794